17వ నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,13 ఆగస్టు 2024

17 నుండి 20 వరకు స్వామి వారి సేవలు నిలుపుదల

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: చిన్న వెంకన్న ఆలయంలో ఈనెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పవిత్రోత్సవాలు సందర్భముగా అలాగే 27వ తేదీ శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా స్వామి వారికి నిత్య కళ్యాణాలు అర్జిత సేవలు నిలుపుదల చేయనున్నట్లు ఆలయం ఈ ఓ వేంద్ర త్రినాధ రావు తెలిపారు. 28వ తేదీ సాయంత్రం పుట్లు పండగ వైభవముగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 30వ తేదీ శ్రావణ శుక్రవారం ఉదయం 9:30 నిమిషాలకు ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు అనివేటి కళ్యాణ మండపం నందు నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

ఎమ్మెల్యేను కలిసిన విద్యా కమిటీ చైర్మన్

నర్సాపురం,మేజర్‌న్యూస్ : స్థానిక రుస్తుంబాదలో గల కొత్తపల్లి సుబ్బారాయుడు మున్సిపల్ హై స్కూల్ నందు ఇటీవల నిర్వహించిన పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలలో చైర్మన్గా విజయం సాధించిన సలాది వరలక్ష్మి సోమవారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ను కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పంపనవెంకటేశ్వరరావు, జనసేనపార్టీ నాయకులు వలవలనాని,దేవిరెడ్డి ధర్మారావు, నిప్పులేటి తారక రామారావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి ఎన్డీఏ ప్రభుత్వం

రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచి 48గంటల్లో రైతు ఖాతాల్లో సొమ్ము

84 వేల 724 మంది రైతుల బకాయిలు రూ. 1674.47 కోట్ల చెల్లింపు..రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్

ఏలూరు,మేజర్‌న్యూస్: రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచి రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతు ఖాతాల్లో సొమ్ము జమచేస్తామని రాష్ట్ర పౌర సరఫరాలశాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌స్పష్టంచేశారు. సోమవారం స్థానిక సర్.సిఆర్ రెడ్డి కళాశాల ఆడిటోరియంలోఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రైతులకు ధాన్యంకొనుగోలు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈసందర్భంగా 35 వేల 374 మంది ధాన్యం రైతులకు రూ. 674.43 కోట్లు చెల్లింపు కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 84 వేల724మందిరైతులకు కట్టని రూ.1674.47కోట్ల బకాయిలను కూటమి ప్రభుత్వం తీరుస్తుందని తెలియజేశారు. రైతుల బకాయిల గురించి ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌వ దృష్టికి తీసుకువెల్లగానే రైతులకు సంబంధించిన దస్త్రాలు వెంటనే పెట్టండని చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎన్ డిఏ కూటమి అధికారంలోకిరాగానే 1000 కోట్ల బకాయిలు చెల్లించిందని, మిగిలిన 674కోట్లు సోమవారం విడుదల చేయడం జరిగిందన్నారు.ఒక్కఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని రూ.472కోట్లు రైతులకు చెల్లిస్తున్నామన్నారు.కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగాఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రైతులకు 50 శాతం సబ్సిడీతో టార్పాలిన్లు అందిస్తామన్నారు. రైతులకు పంటల భీమీ ప్రీమియంను ప్రభుత్వం ఉచితంగా చెల్లించే యోచన ఉందన్నారు.గత ప్రభుత్వం రైతులను సంక్షోభంలో నెట్టేసిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.రైతులు ఎక్కడ అర్థికంగా ఇబ్బందిపడకుండా ఎటువంటి కష్టాలు లేకుండా పనిచేయాలన్నాదే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు.ఈ నెల 16 నుండి నిర్వహించే గ్రామ సభల్లో సిసిఆర్ కార్డులు లేని కౌలు రైతులకు సిసిఆర్ కార్డులందించే చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూగత రబీలో 2 లక్షలపైగా మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 17 వేల 496 మంది రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందన్నారు.అయితే రైతులకు సుమారు 200 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించవల్సి వుండగా నూతన ప్రభుత్వం ఏర్పడిన తదుపరి తొలుత రూ. 153 కోట్లు చెల్లించడం జరిగిందని నేడు రూ. 47.53 కోట్లు 2వేల 116 మంది రైతుల వ్యక్తిగత ఖాతాలకు ప్రభుత్వంజమ చేస్తుందన్నారు.పౌర సరఫరాల సంస్థ యండి వీరపాండ్యన్ మాట్లాడుతూ గత రబీలో 12.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి తీసుకోవడం జరిగిందన్నారు.

సమావేశంలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్,తాడేపల్లి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్,దెందులూరుశాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ తదితరులుప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ,శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), సొంగా రోషన్ కుమార్, సిర్రి బాలరాజు, పత్సమట్ల ధర్మరాజు,జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పౌరసరఫరాలశాఖఅధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కోళ్ల వ్యర్థాలు వినియోగిస్తున్న ఇద్దరిపై కేసు

3 వాహనాలు సీజ్
- చేపల చెరువుల్లో కోళ్ల వ్యర్థాలు వినియోగిస్తే చర్యలు
జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి హెచ్చరిక

భీమడోలు,మేజర్‌న్యూస్: కోళ్ల వ్యర్థాలను చేపల చెరువులలో వినియోగిస్తే క్రిమినల్ తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి హెచ్చరించారు.భీమడోలు మండలం పెదలింగంపాడు గ్రామంలో సోమవారం ఘంటా మోహనరావు, లంకనాని అనే ఇరువురు చెరువులకు మూడు లారీలలో కోడివ్యర్థాలు చేపలచెరువులకు తరలిస్తున్నారనే సమాచారం తో భీమడోలు తహసీల్దార్‌ను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అప్రమత్తం చేసి, సదరు లారీలను సీజ్ చేసి, వ్యక్తులపై కేసులు నమోదు చేయాలనీ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ననుసరించి రెవిన్యూ, పోలీసు,మత్స్యశాఖ అధికారులతో కూడిన మండల టీం వెంటనే దాడిచేసి భీమడోలు రైల్వే గేటు వద్దకోడివ్యర్థాలతో ఉండి గ్రామమునకు వెళుతున్న(1).ఏపీ 39యూఏ 4993,(2).ఏపీ 39 యువి 4649(3)టి ఎస్ 11 యూసీ 8478 నంబర్లు గల 3లారీలను సీజ్ చేసి,ఘంటా మోహనరావు, లంక నాని లపై కేసులు నమోదు చేశారు.కోడి వ్యర్థాలను భీమడోలు డంపింగ్ యార్డ్ నందు పూడ్చి పెట్టడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు.

వీఆర్ఏల సంఘం అధ్యక్షుడిగా రాజు

నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షునిగా అమలాపురపు రాజు ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బుంగ గణేష్, డివిజన్ అధ్యక్షులు మోటూరి మోసేల పర్యవేక్షణలో ఎన్నిక నిర్వహించారు. ఈఎన్నికలో కార్యదర్శిగా పొన్నపల్లి వంశీ, గౌరవాధ్యక్షులుగా నాగులు, ఉపాధ్యక్షుడిగా రాపాక వరప్రసాద్లు ఎన్నికయ్యారు. మరి కొంతమంది కార్యవర్గ సభ్యులు, కోశాధికారిణి ఎంపిక చేయవలసిన అవసరం ఉందని డివిజన్ అధ్యక్షుడు మోసే తెలిపారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

చిన్న వెంకన్న సేవలో డిఎస్పి శ్రావణ్ కుమార్ దంపతులు

ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: ద్వారకాధీసుని ఆలయానికి ఏలూరు డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ సతీసమేతముగా సోమవారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగావారు స్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు. ఆలయ ఏఈవో మెట్టపల్లి దుర్గారావు స్వామివారి జ్ఞాపికను అందించారు.

ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో యస్ఆర్ రంగనాథన్ జయంతి

నర్సాపురం,మేజర్‌న్యూస్ : గ్రంథాలయ ఉద్యమకారులు, గణిత శాస్త్రజ్ఞుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ జయంతి వేడుక స్థానిక ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త రంగినేడి సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని డా.రంగనాథన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పిల్లలను ఉద్దేశించిఆయన మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమం లోప్రముఖ పాత్రవహించారని పంచ సూత్రాలు ప్రతిపాదించారని, అందరికీ పుస్తకాలు, ప్రతి పుస్తకం నకు ఒక చదువరి, ప్రతి చదువరికి ఒక పుస్తకం అనే విషయాలను నేర్పించారు.ఈసూత్రాల ద్వారా గ్రంధాల యాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని,అంత మాత్రమే కాకుండా గ్రంథాలయ శాస్త్రంలో గ్రంథాలను ఒక క్రమ పద్ధతిలో అమర్చు నిమిత్తంగ్రంథాలయ వర్గీకరణను సృష్టించినారని అన్నారు.భారత ప్రభుత్వంఆగష్టు 12వ తేదీన డాక్టర్ రంగనాథన్ జయంతి ని..గ్రంథ పాలకుల దినోత్సవగాగుర్తించడం జరిగింది. పిల్లలందరూ గ్రంథాలయను ఉపయోగించుకునిమంచి విజ్ఞాన వంతులు అవ్వాలని మనందరికీ గ్రంథాలయం అందుబాటులో ఉందని "అక్షరాన్ని నమ్ముకున్న వారికి ఆత్మవిశ్వాసాన్ని అలవర్చుకున్న వారికి అపజయం లేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో సుధీర్ మోహన్, సూర్యం బాబు ,స్కూల్ హెచ్ఎం నాగలక్ష్మి ,జీవన్ కుమార్, సురేష్ శ్రీనివాస్ నాగరాజు సురేష్ కుమార్ శ్యాం బాబు తదితరులు గ్రంథాలయ పాఠ కులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం, మేజర్‌న్యూస్: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి యువతకు పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక విష్ణు కాలేజ్ ఆడిటోరియం నందు జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో "నష ముక్త్ భారత్ అభియాన్" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.మంచి చెడు తెలిసిన వయస్సులో చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా వాటి బారిన పడితే వారికి దగ్గరగా ఉండి అవగాహనతో మార్చే ప్రయత్నం చేయాలని సూచించారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్, వైద్య కళాశాలలులో మత్తు పదార్థాలు నిరోధానికి అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మన జిల్లాలోఅధికారుల మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సమావేశాలు నిర్వహించి యువతను మాదకద్రవ్యాల నుండి దూరంగా ఉంచడంలో తమ వంతు కృషి చేయాలన్నారు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం కారణంగా హింసకు ప్రేరేపితలు అవుతారని, మానసికంగా కూడా గందరగోళ పరిస్థితి ఉంటుందని,ఇటువంటి వాటికి దూరంగా ఉండాలన్నారు .స్నేహాలు, బంధాలు, బంధుత్వాలు ముత్తు పదార్థాల సేవనంతో దూరం కాగలరని, సమాజంలో మంచి నడవడికతో మెలగాలని సూచించారు. మత్తు పదార్థాల కేసుల్లో బుక్ అయితే లాయర్లు ఏర్పాటు, కోర్టులు చుట్టూ తిరగడం చాలా ఖర్చుతో కూడుకున్న పని అని, సమాజంలో మీతో పాటు మీ తల్లిదండ్రులు కూడా దోషులుగా చూసే పరిస్థితి మీరు తేకూడదని హితవు పలికారు.

మత్తు పదార్థాలు కారణంగా జైలు జీవితం, మరణానికి దారి తీయడం వంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు.తొలుత పలువురు విష్ణు కాలేజీ విద్యార్థులు మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు, మానవుల శరీరంలో ఆరోగ్యంపై చూపించే ప్రభావాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు.చివరిగా మత్తు పదార్థాలకు దూరంగఉందాంఅంటూ సామూహికప్రతిజ్ఞ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పి వి.భీమారావు, సెబ్ అడిషనల్ ఎస్పీ ఎటివీ రవికుమార్, డిఇఓ నాగమణి, విష్ణు కళాశాల ప్రిన్సిపాల్ ఐ.ఆర్.కే రాజు,ఎం.వేణు, విద్య, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పలు సమస్యలపై కలెక్టర్‌తో చర్చించిన ఎంపీ పుట్టా మహేష్

ఏలూరు, మేజర్‌న్యూస్ : పలు ప్రజా సమస్యల గురించి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జిల్లా కలెక్టర్ వెట్రి సెల్విని సోమవారం కలిసి చర్చించారు.అంధ విద్యార్థి శివప్రసాద్‌కి తగు ఉపాధి కల్పించాలని ఆగష్టు 15వ తేదీన జంగారెడ్డిగూడెం గురుకుల ఐఐటీ అకాడమీ విద్యార్థి సూర్య తెజెశ్వి అమెరికా ఫీల్డ్ సర్వీస్ కల్చరల్ ఎక్స్చేంజ్ కార్యక్రమనికి ఇండియా నుండి 30 మంది ఎన్నికకాగా, ఏలూరు జిల్లా నుండి ఎన్నికై యూ ఎస్‌కి వెళ్తునందున తనకి ప్రశంసా పత్రం ఇవ్వాలని కోరారు.ఏలూరు పార్లమెంట్‌కు సంబందించిన కేంద్ర ప్రభుత్వం నుండి పెండింగ్‌లో ఉన్న దీర్ఘకాలిక ప్రాజెక్ట్ పనుల వివరాలు సిద్ధం చేయవలసిందిగా కోరారు. టి.నర్సాపురంలో త్రాగు నీటి అవసరాలు నిమిత్తం బోరు, పైప్ లైన్ వెయ్యాలని. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ స్కీం ఫండ్స్ నుండి అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్‌ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.ఇలా పలు ప్రజా సమస్యలపైన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జిల్లా కలెక్టర్ వెట్రి సెల్విని మర్యాదపూర్వకంగా కలిసి చర్చించడం జరిగింది.

మేలు జాతి పశు పోషణతో రైతులకు ప్రయోజనం

- హెరిటేజ్ ప్రాంతీయ అధికారి నాగ అప్పారావు



టి.నర్సాపురం,మేజర్‌న్యూస్: మేలు జాతి పశు పోషణతో రెట్టుతులు ఆర్థికంగా మెరుగుపడతారనిహెరిటేజ్‌డెయిరీప్రాంతీయ (విజయవాడ) అధికారి పి.నాగఅప్పారావు అన్నారు.బొర్రంపాలెంలో టి.నరసాపురం హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్‌వారి ఆధ్వర్యంలో సోమవారం పాడిరైతుఅవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పి. నాగ అప్పారావు మాట్లాడుతూ పాడి పశువుల పెంపకంలో పాత సాంప్రదాయ పద్ధతుల వలన నష్టాలు చవి చూడవలసి వస్తున్నాయన్నారు.నూతనసాంకేతికవిధానం పెంపొందించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.పాడి గేదెల పెంపకం కంటే ఆవుల పోషణలో అధికఆదాయంపొందవచ్చు అన్నారు. హెరిటేజ్ పాడి రైతులకు 2లక్షల రూపాయల ఉచిత ప్రమాద భీమా సౌకర్యాన్ని సంస్థ అందిస్తున్నదని,ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవలసినదిగా కోరారు.హెరిటేజ్ పశుదాణాగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ టీ. నరసాపురం ఇంచార్జ్ బి.నాగేశ్వరరావు, అల్లిపల్లి ఇంచార్జ్ జి.వెంకటేష్, పాలకేంద్రం ప్రతినిధి కె.గంగాధరరావు, స్థానిక పాడి రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాయకర్‌ను కలిసిన డుచేన్ ముష్కులర్ డిస్ట్రోఫీ వ్యాధిగ్రస్తులు

నర్సాపురం,మేజర్‌న్యూస్ : భారత్ ఎండి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో డుచెన్ మస్కులర్ డిస్ట్రోఫి వ్యాధి గ్రస్తులువారి తల్లితండ్రులు ఎమ్మెల్యే నాయకర్ గారిని కలిసి వారు పడుతున్న ఇబ్బందులు తెలియ జేశారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో కలసి మందులు సరఫరా ఇతర అవసరాల గురించి అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరారు .అనంతరం నాయకర్ వీటి పై స్పందిస్తూ తప్పకుండా సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి అలాగే అసెంబ్లీలో కూడా ప్రస్తావిస్తామని హామి ఇచ్చారు.

భూముల్లో సాగు చేయనివ్వండి

లేదా సొంత గ్రామానికి తరలి వెళ్తాం
శివగిరి, గాజులగొంది నిర్వాసితులు



జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:ప్రభుత్వంతమకు కేటాయించిన భూములను ఐదు సంవత్సరాలుగా సాగు చేస్తుంటే ఇప్పుడు వీఆర్ఓ, ఆ భూములను సాగు చేయొద్దు అంటూ అడ్డుకుంటున్నారని శివగిరి, గాజులగొంది నిర్వాసితులు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాల యం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తహసిల్దార్ సం దీప్‌కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ మండలంలోని పినారాయణపురం రెవెన్యూ పరిధిలో ఐదేళ్ల క్రింద రెవెన్యూ అధికారులు తమకు భూమికి బదులు భూమి కింద 193 ఎకరాలు కేటాయించి పట్టాదారు పాస్ పుస్తకాలు అందించారని అయితే హద్దులు వేయలేదని పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది తమ భూములను ప్రతి ఏడులాగే గ్రామస్తులంతా కలిసి సాగుకు దున్ను తుంటే స్థానిక వీఆర్వో అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను అడ్డుకున్న వీఆర్వోను ఇదేమిటి అని ప్రశ్నించగా భూములకు సరిహద్దులు లేని కారణంగా సాగు చేసుకునేందుకు వీలులేదని పేర్కొన్నట్లు వెల్లడించారు.తమకు పాస్ పుస్తకాలు అందించినప్పుడు ఉన్న విఆర్ఓ, ఇప్పుడు సాగుకు నిరాకరించిన వీఆర్వో ఒక్కరే కావటం విశేషం. అప్పుడు సాగుకులేని అభ్యంతరాలు ఇప్పుడు ఎందుకని వీఆర్వోను ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని నిర్వాసిత గిరిజనులు పేర్కొంటున్నారు. తమ భూములపై ఏదైనా అభ్యంతరం ఉంటే తమ పాస్ పుస్తకాలు వెనక్కి తీసుకొని మరోచోట భూములు కేటాయించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన తమను రెవెన్యూ అధికారులు చులకనగా చూస్తున్నారని ఉన్నతాధికారులు కోరారు తమ న్యాయం చేయాలని కోరారు. తమ జీవనోపాధికి ఎటువంటి ఆసరా లేనప్పుడు మళ్లీ తమ పాత గ్రామాలకు తరలి వెళ్లి పోతామని తెలిపారు. సాగు చేసుకునేందుకు భూములను ఇప్పించండి లేదా తమ సొంతగ్రామాలకుపంపించండి అంటూ ఉన్నతాధికారులను నిర్వాసిత గిరిజనులు కోరుతున్నారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలోఅరగంటి రాములమ్మ, కోటం పండు దొర, ఎన్ రాజేష్, కోటం నరసింహ శివగిరి,గాజుల గొంది గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



క్షుద్ర పూజల పట్ల భయాందోళనలో గ్రామస్తులు

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: గ్రామంలోని కుచ్చేల మెట్టపై గత రెండు రోజులుగా క్షుద్ర పూజలు జరపడం పట్ల గ్రామప్రజలు భయాందోళన చెందుతున్నారు. పసుపు కుంకుమ పూలతో పూజలు నిర్వహించడంపై క్షుద్ర పూజలా గుప్త నిధులు కోసమా దుండగులు చేసే పనులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు రేవులో పడి వ్యక్తి మృతి

భీమడోలు,మేజర్ న్యూస్: భీమడోలు రైల్వే స్టేషన్ సమీపంలో గల ఏలూరు కాలువ రేవు వద్ద స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు జారిపడి ఒక వ్యక్తి చనిపోయిన సంఘటన భీమడోలులో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. భీమడోలు ఫైర్ ఆఫీసర్ నాగరాజు తెలిపిన వివరాల మేరకు, భీమడోలు గ్రామానికి చెందిన పిల్లి సుబ్రహ్మణ్యం(43) తెల్లవారు జామున స్నానం చేసేందుకు ఏలూరు కాలువ వద్దకు వచ్చారు. స్నానం చేస్తూ ప్రమాదవ శాత్తు కాలువలోనికి జారిపోయారు. దీనిని ఆలస్యంగా గమనించిన స్థానికులు అతనిని రక్షించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. విషయాన్ని భీమడోలు ఫైర్ సిబ్బందికి తెలియజేశారు. దీనిపై స్పందించిన ఫైర్ సిబ్బంది స్థానికుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. రెండు గంటలు గాలింపు తర్వాత మృతదేహం ఆ ప్రాంతానికి 50 మీటర్ల దూరంలో గల తూడు మధ్య చిక్కుకున్నట్టు గమనించారు. మృతదేహాన్ని వెలికి తీసి వారి బంధువులకు అప్పగించారు.

సీనియర్ ఫాదర్ ఇన్నయ్య ఇకలేరు

ఏలూరు, మేజర్ న్యూస్: ఏలూరు ఆర్.సి.యం డయాసిస్‌లో సీనియర్ ఫాదర్ చింతగుంట ఇన్నయ్య అనారోగ్యంతో ఆదివారం రాత్రి స్థానిక జేవియర్ నగర్‌లోని పెజ్జోలి వైద్యశాలలో మృతి చెందారు. ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు,వికార్ జనరల్ డాక్టర్ పి.బాల ఫాదర్లు ఐ.మైఖల్, జి.మోజెస్, టి.ఇమ్మానుయేల్, రాజు,బాబుజార్జిఅనేకమందిఫాదర్లుఇన్నయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పీఠాధిపతి పొలిమేర జయరావు మాట్లాడుతూ 49 సంవత్సరాలు గురువుగా ఆధ్యాత్మిక అభివృద్ధికి విద్య వైద్య సేవా రంగాల్లో ఇన్నయ్య ప్రత్యేక కృషి చేశారన్నారు.ప్రత్యేక దివ్య పూజబలిని కదిద్రల్ చర్చిలో అర్పించారు. అనంతరం జానంపేటలో అంత్యక్రియలు నిర్వహించారు.

స్పందనకు వందనం

లోవోల్టేజి సమస్య పరిష్కారానికి ట్రాన్స్ ఫారం ఏర్పాటుపై గ్రామస్తుల హర్షం

టి.నర్సాపురం,మేజర్‌న్యూస్: మండల కేంద్రం టి.నర్సాపురంలో గృహ అవసరాల విద్యుత్‌వి నియోగ దారులు ఎదుర్కొంటున్నలో ఓల్టేజీ సమస్య పరిష్కారానికి టి.నరసాపురం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ట్రాన్స్ ఫారం ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త యస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ మండల కేంద్రం టి నరసాపురంలో ప్రధాన రహదారికి ఇరువైపులా నివసిస్తున్న ప్రజలులో విద్యుత్‌వోల్టేజి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, గృహోపకరణాలు కూడా కాలిపోతున్నాయని సమస్య పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్థానిక అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు.వారు స్పందించి సమస్య పరిష్కరించినందుకు "స్పందనకు వందనం" అంటూ ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, కామవరపుకోట ఏడి, టీ.నర్సాపురం విద్యుత్ శాఖ ఏఈ దాసరి శ్రీనివాస రావు, సిబ్బందికి, స్థానిక అధికార, ప్రతిపక్ష పాత్రికేయ మిత్రులకు గ్రామస్థుల తరపున ఆయనకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాదంశెట్టి ప్రభాకర్, అనుమోలు - రామ్మోహన్, లింగారెడ్డి శ్రీనివాస్,షేక్ ఇషావలి, బచ్చు సూర్యనారాయణ, బచ్చుబాబు, బచ్చు మల్లు,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

14వ తేదీ వరకు శిక్షణ తరగతులు

పెనుగొండ,మేజర్‌న్యూస్ : పెనుగొండ మండల కేంద్రంలో సోమవారం నుంచి 14వ తేదీ వరకు మండలంలోని సర్పంచ్, కార్యదర్శులకు రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాలునిర్వహించనున్న ట్లు ఎంపీడీవో శ్రీనివాస్ దొర సోమవారం తెలిపారు.ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ శిక్షణతరగతులుఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. దీనిలో అన్ని పంచాయతీల్లో శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, జిపిడిపి, వీధిదీపాలు నిర్వహణ అంశాలపై కార్యదర్శులు, సర్పంచులకు శిక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో పెనుగొండ సర్పంచ్ నక్కా శ్యామలా సోని శాస్త్రి, మండల ఎంపీపీ పాల్గొని శిక్షణ తరగతులు విజయవంతం కావాలని కోరారు

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు అరికట్టాలి

కైకలూరు,మేజర్‌న్యూస్, బంగ్లాదేశ్‌లో ఇటీవల కాలంలో చెలరేగిన హింసకాండలో హిందువులపై దాడులు ఎక్కువ య్యాయని వాటిని అరికట్టాలని హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. హిందువులపై దాడికి వ్యతిరేకంగా కైకలూరు, కలిదిండి గ్రామాల్లోర్యాలీలు నిర్వహించారు. అలాగే శ్రీ శ్యామలంబ ఆలయం పద్ద నుండి తాలూకా సెంటర్ వరకు జరిగిన ర్యాలీలో పెద్ద ఎత్తున హిందువులు పాల్గొని నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ. ముస్లిం దేశాలలో హిందువులపై దాడులు తరచూ జరుగుతున్నా యని ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకుని హిందువులకు రక్షణ కల్పించాలని కోరారు.అల్ప సంఖ్యలో ఉన్న హిందువులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్నాయని, ప్రపంచదేశాల్లో ఉన్న హిందువులందరికీ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాలూకా సెంటర్లో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు.ఈకార్యక్రమంలోకీర్తివెంకటరాంప్రసాద్,మేడిశెట్టి పాములు, శ్యామలరావు,యానాలబసవయ్య,సాయిగిరి పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల విద్యార్థులు జాగ్రత్త వహించాలి

ఐసిటిసి కౌన్సిలర్ జేసు ప్రసాద్ బాబు

నర్సాపురం, మేజర్‌న్యూస్ : స్థానిక నారాయణ కళాశాల విద్యార్థు లకు ఆరోగ్య స్థితి, హెచ్ఐవి ఎయిడ్స్, సుఖ వ్యాధులు, డ్రగ్స్‌పై అవగా హన కార్యక్రమంసోమవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ ఆసుపత్రి ఐటీసీటీ కౌన్సిలర్ జిజేసు ప్రసాద్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థులుఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, దుర్వాసనాలకు కాకుండాఇటీవల వస్తున్న సుఖ వ్యాధుల పట్ల అవగాహనకలిగి ఉండాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి ఆంధ్ర ప్రదేశ్ స్టేట్‌ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ నర్సాపురం ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి అధ్వర్యంలోఈకార్యక్రమం జరిగింది .డ్రగ్స్‌కి దూరంగాఎలా ఉండాలి వంటివాటిమీద అవగాహన కల్పించారు.సూర్యకళాశాలసెక్రటరీఘంటసాలబ్రహ్మాజి పాల్గొన్నారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

భీమడోలు,మేజర్‌న్యూస్: నేటి బాలలే రేపటి పౌరులు అన్న నానుడి గుర్తుగా, సమాజంలో యువత మాదకద్రవ్యాలు బారిన పడకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమం శ్రీ మాధురి జూనియర్ కాలేజ్(బాలికల ప్రత్యేక) ప్రాంగణం నందు జరిగింది. మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ బీబీ రవి కుమార్ సబ్ ఇన్ స్పెక్టర్ సుధాకర్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గిరిజ కుమారి పాల్గొన్నారు.ఈ సందర్భంగాసీఐ రవికుమార్ మాట్లాడుతూ, నేటియువత ఏవిధంగా మాదకద్రవ్యాలకు బానిసఅవుతుంది,ఎలా వాటి బారిన పడి నష్టపోతున్నారు, వాటికి ఏలా దూరంగా ఉండా లనితెలిపారు. 14500టోల్‌ఫ్రీనెంబర్‌ఎలాసద్వినియోగించాలి తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత ప్రేమ్ కుమార్ , ప్రిన్సిపాల్ అశోక్, కేసరి, కళాశాల ఇంచార్జీ బాలు,అధ్యా పకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం చివరి బాగంలో డ్రగ్ ఫ్రీ ప్రతిజ్ఞ విద్యార్థులతో చేయించి మొక్కలు నాటారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పుపై పునఃసమీక్ష చేయాలి

భీమవరం,మేజర్‌న్యూస్: ఈనెల 1వ తారీకున సుప్రీం కోర్టు 7గురు సభ్యుల ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అంశంపై ఇచ్చిన తీర్పు రాజ్యాంగ మౌలిక స్వరూ పానికి,సామాజికన్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని, 6:1సభ్యుల తీర్పును పునఃసమీక్ష చేయాలని, ఈ విషయంలో రాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర ప్రభుత్వం పెద్దలు జోక్యం చేసుకొని దళితులలో నెలకొన్న భయాలను పరదోలాలని అంబేద్కర్ ఆలోచన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవ్వాకుల. వి.ఆర్.భరత్ కుమార్ కోరారు. సోమవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టరేట్ నందు కలెక్టర్ చదలవాడ. నాగరాణిని కలిసి వినతి పత్రం అందజేశారు.. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ, క్రిమిలేయర్ అంశంపై సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ ధఖాలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలోదళితజేఏసీనాయకులు చీకటిమిల్లి.మంగరాజు, పొన్నమండ. బాలకృష్ణ ,జె.సత్యసుదమా కటికతల రాజారావు, సిరింగుల.వెంకటరత్నం,గుంపుల.సత్యకృష్ణ,వసంతాడ. నాగేశ్వం రావు, ప్రసాద్ తదితరులు పాల్గొ న్నారు.

దాతల సాయంతో 55వ రోజుకు చేరిన అన్న క్యాంటీన్

కైకలూరు,మేజర్‌న్యూస్: కైకలూరు నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్య తలు స్వీకరించిన రోజు నుండి శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలు మేరకు దొక్కా సీతమ్మ స్ఫూర్తితో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ 55రోజుకు చేరింది. ఈరోజు అన్నదాతగా టేకి పద్మావతి, టేకి (అబ్బు) పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్య క్రమం నిర్వహించడం జరిగింది.సుమారు 400 మందికి అన్న దానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కైకలూరు జనసేన కొల్లి వరప్రసాద్ (బాబీ) తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పులా రాజి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించిన రోజు నుండి దాతల సహా యంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ 55రోజుకు చేరుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.అధికారికంగా ప్రభుత్వం ప్రారంభిం చేంతవరకు ఇలా దాతల సహాయంతో నడుపుతామని తెలిపారు.ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు తులసి పూర్ణచంద్రరావు, పెరుగు నాగరాజు, అద్దంకి రమేష్, వెంకట్రావు , రామాయణం కొండలరావు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే తమ లక్ష్యం

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: అందరూ ఆరోగ్యంగా ఉండాలనేది తమలక్ష్యమని టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు తమ్మిన సాంబ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దర్భగూడెం ఆర్ సి ఎం పాఠశాల వద్ద కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రమం ఆసుపత్రి వైద్యులచే ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుండె జబ్బులు, సాధారణ వ్యాధులు, షుగర్ వ్యాధి, చెవి, ముక్కు గొంతు కంటి పరీక్షలు తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరంలో 250 మందికి వైద్య సేవలు పొందినట్లు కూటమి నాయకులు తెలిపారు. వీరిలో శస్త్ర చికిత్సలు అవసరం అయినా పదిమందిని గుర్తించి చికిత్సలు నిమిత్తం ఆశ్రమం ఆసుపత్రి కు రిఫర్ చేశారు. అలాగే వైద్య శిబిరమునందు పలువురు రక్తదానం చేశారు వారికి ఆశ్రమం తరపున సర్టిఫికెట్లను అందజేశారు. ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచించే నాయకులు మరింత ముందుకు ఎదగాలని అక్కడికి వచ్చిన ప్రజలు దీవించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ జడ్పిటిసి బాసిన రాజబాబు, టిడిపి నాయకులు బుడుపుటి చిరంజీవి, గన్నమని సతీష్, అలవాల గంగిరెడ్డి, గుడ పాటి పుల్లయ్య ఆశ్రమ ఆసుపత్రి వైద్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

ఏలూరు,మేజర్‌న్యూస్: నేటి విద్యార్థులు రాజ్యాంగం గురించి తెలుసుకునేలా ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం, హేలాపురి బాలోత్సవం, భారత బచావో బహుజన్ ఆఫీసర్స్ ఆండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఏలూరు, ఏలూరు స్మార్ట్ సిటీ లైన్స్ క్లబ్ ఇతర సంఘాల సంయుక్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం, భారత రాజ్యాంగం 75 వ వార్షికోత్సవం వేలాదిమంది విద్యార్థులతో చిత్రలేఖనం బిట్ కొచ్చిన్స్,వేషధారణ పోటీలు నిర్వహించారు.100స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు కాలేజీల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. రాజ్యాంగం గురించి ఇచ్చిన వంద ప్రశ్నలులో హైస్కూల్ విద్యార్థుల్లో 58 మంది కాలేజీ విద్యార్థులు నూరు శాతం మార్కులు సాధించారు.కస్తూర్బా గర్ల్స్ హైస్కూల్‌లో జరిగిన చిత్రలేఖనం పోటీలకు ఎమ్మెస్ కాంతారావు పి శ్రీనివాస్ నిర్వహణను పర్యవేక్షించి ఎలిమెంటరీ హైస్కూలు కాలేజీ విద్యార్థులలో విజేతలను ఎంపిక చేశారు..రాజ్యాంగంపై ఇచ్చిన 25 ప్రశ్నలకు ఇచ్చిన పరీక్షలను ఎస్ కస్తూరి రావు, పి ఆంజనేయులు, ఎన్. గంగాభవాని, ఎమ్మెస్ఎన్‌లక్ష్మి, పిదుర్గాప్రసాద్ పిఉష,విజిఎంవిఆర్ కృష్ణారావు పర్యవేక్షించి హై స్కూల్ కాలేజీ విద్యార్థుల్లోమార్కులు సాధిం చిన 75మందిని ఎంపిక చేశారు. పేరయ్య కోనేరు రామకోటి సభా ప్రాంగణంలో జరిగిన స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ పోటీల్లో రంగవర ప్రసాద్ కే శ్రావణి కుమారి మీన్యాయనిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. కళా దీపిక నృత్య అకాడమీ, స్వచ్ఛభారతి డాన్స్ అకాడమీ విద్యార్థులు, పోతునూరుకు చెందిన సూర్యకుమారి శిష్య బృందం సందేశాత్మక గీతాలకు శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమాన్ని అభినయ నుంచి భారతి ప్రధాన కార్యదర్శి డిహేమ సుందర్ పర్యవేక్షించారు.అనంతరం రామకోటి కళావేదికపై జరిగిన సభకు బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లుస్వాగతం పలికారు.సభకు నిర్వాహక కమిటీ సమన్వయకర్త రిటైర్డ్ తహసిల్దార్ గుబ్బల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభా వేదికపై ముఖ్య అతిథులుగా డిఆర్‌డిఏ పిడి డాక్టర్ ఆర్ విజయ రాజు, నెహ్రూ యువ కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ డి కిషోర్, మాజీ ఎమ్మెల్సీ రామ సూర్యా రావు, నిర్వాహక కమిటీ సభ్యులు గుడిపాటి నరసింహారావు, విజిఎంవి ఆర్ కృష్ణారావు, డి హేమసుందర్, మేతర అజయ్ బాబు ఎన్ కస్తూరిరావ్, పిఆంజనేయులు,ఏరంగవర ప్రసాద్, కే శ్రావణ కుమారి, పెరియార్, కే శ్రీనివాసరావులు సభా వేదికపై ఆశీనులు అయ్యారు. సభకు హాజరైన అందరితో రాజ్యాంగ పీఠికనుదేవరకొండ వెంకటేశ్వర్లు చదివి ప్రమాణం చేయించారు. డాక్టర్ ఆర్ విజయ రాజు నెహ్రూ యువక కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ డి కిషోర్, మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసిం హారావు, మేతర అజయ్ బాబు తదితరులు ప్రసంగించారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సిహెచ్ జగదీష్,టీతులసి కే శ్రీనివా సరావు బృందం పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేయడంలో పాల్గొన్నారు.

ఆలమూరు బాణాసంచా కర్మాగారంలో అగ్నిప్రమాదం

పెనుమంట్ర,మేజర్‌న్యూస్ : ఆలమూరు గ్రామ చివారు రాష్ట్ర రహదారికి చేర్చి ఉన్న దీపావళి మందు గుండి సామాగ్రి అమ్మకం దుకాణంలో అగ్ని ప్రమాదం జరిగింది. సోమవారం ఉదయం సుమారు పది గంటలసమయంలో పొగమాదిరిగాప్రారంభమైనఈ అగ్నిప్రమాదం క్రమంగా మంటలుకు దారి తీసింది. ఈ దుకాణంలో భారీగా బాణ సంచ ఉండటంతో క్రమంగా మంటలు భారీగా ఎగిసిపడటంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఈ క్రమంలోనే పోలీసులు అక్కడికిచేరుకునిట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.ఆప్రాంతానికి ఎవరూ వెళ్లకుండా టాపిక్ ని కట్టడి చేశారు. ఆ ప్రాంతమంతా భారీగా పొగ వ్యాపించడంతో ఏం జరిగిందోనట్టు చుట్టుపక్కలప్రాంతాలవారు భయాందోళన గురయ్యారు. అటు ఇటు పరుగులు తీశారు. ఘటన స్థలాన్ని చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఆలస్యంగా ఘటన స్థలానికి చేరుకున్నప్పటికీ అగ్నిమాపక రెండు వాహనాల సిబ్బంది సుమారు గంటన్నర పాటు శ్రమించి మంటను అదుపులోకి తీసుకొచ్చారు.

ఘటన స్థలాన్ని నరసాపురం డిఎస్పి శ్రీనివాసరావు పరిశీలించి వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తున్నాట్లు వెల్లడించారు. సుమారు పది లక్షల వరకు నష్టం జరిగి ఉండవచ్చని అంచనా ఏది ఏమైనప్పటికీ ఎవరికి ఏ ప్రమాదం జరగకుండా మంటలను అదుపులోకి తీసుకున్న ఫైర్ సిబ్బందికి ప్రజలు హర్ష వ్యక్తం చేశారు.

రాజ్యాంగ హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్

బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్: రాజ్యాంగం కల్పించినఉచిత న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ తెలిపారు.రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని పులి రామన్నగూడెం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సోమవారంఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కార్యదర్శి కె.రత్నప్రసాద్‌మాట్లాడుతూ ప్రతి నిరుపేదలకు న్యాయం అందించేందుకు రాజ్యాంగం హక్కు కల్పించిందని ఆయన అన్నారు. తమ పిల్లల్ని చదివించుకోవడం వలన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు.

పాఠశాలలోని విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులపై విద్యార్థులను పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మారుమూల గ్రామం ముంజులూరులో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలోబార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముళ్ళపూడి శ్రీనివాసరావు, న్యాయవాది ఉద్దండం ఏసుబాబు, ఏవివి భువనేశ్వరి,ఎం.క్రాంతికుమార్, మేకల రామ్మోహనరావు, ఎం నాగులపల్లి పెద్దిరాజు, ఎస్పై వెంకన్న పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ రెడ్డి,రాజుకు సేవా పురస్కారాలు

పెనుమంట్ర,మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ గుర్తింపు పొందిన మనం ఫౌండేషన్, చైర్మన్ కే,చక్రవర్తి ఆధ్వర్యంలో 78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్టీసీ క్రాస్ రోడ్ సిటీ కల్చరల్ సెంటర్ హైదరాబాదు నందు, ఏర్పాటు చేసిన కార్యక్రమములో పురస్కారాలు అందజేశారు. ప్రముఖ సమాజ సేవకులు, జాతీయ అవార్డు గ్రహీత కర్రి మురళి శ్రీనివాస్ రెడ్డిని, జాతీయ అంతర్జాతీయ అవార్డు గ్రహిత డాక్టర్ సాకా రాజు ని మనం ఫౌండేషన్ ద్వారా ఎంపిక చేసి డాక్టర్ సాకా రాజు కి ఇంటర్నేషనల్ మనం బుక్ ఆఫ్ రికార్డ్ అంతర్జాతీయ అవార్డును, చలనచిత్రరంగానికి చెందిన ప్రముఖ గాయని శ్రేయ ఘోషల్ చేతులు మీదుగా త్రివర్ణ పతాకంతో అలంకరించిన తలపాగానురాజుకి ధరించి అవార్డును అందజేశారు, మురళి శ్రీనివాస్ రెడ్డికి, ప్రధాన శాస్త్రవేత్త మానుకొండ శ్రీనివాస్ చేతుల మీదుగా మదర్ థెరిస్సా జీవన సాఫల్య పురస్కారం అందజేశారు, శ్రీనివాస్ రెడ్డికి రాజుకిఈ అవార్డులు రావడం పట్ల బొడ్డు సులోచన విక్టర్ బాబు, మమత స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు కోరుకొండ జాన్, నక్కా నరేష్ కుమార్, కర్రి అచ్యుత రామారెడ్డి, కాకొల్లు జెస్సి జైహింద్ కుమార్, సిర్ల శ్రీనివాస్ రెడ్డి(సి ఎస్ ఆర్) గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి, మట్టా రాము, రామారెడ్డి, పెదపాటి సురేష్, పమ్మి చంద్రరావు, ఏలంగి మురళి బంధుమిత్రులు స్నేహితులు శ్రేయోభిలాషులుహర్షం వ్యక్తం చేశారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల ప్రతిజ్ఞ

పాలకొల్లు, మేజర్ న్యూస్: పట్టణ పరిధిలోగల జివిఎన్ వి ఆర్ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల యందు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా, నషాముక్త్ భారత్‌అభియాన్‌ఆదేశాల మేరకు 'డ్రగ్ దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ' నిర్వహించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీ ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, డ్రగ్స్ తీసుకుంటే కలిగే నష్టాలను విద్యార్థులకి వివరించారు, విద్యార్థులకు దినోత్సవ విశిష్టతపై అవగాహన కల్పించారు, విద్యార్థులు ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. అనంతరం డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్దుబాటు ప్రక్రియను బహిష్కరించిన ఉపాధ్యాయులు

భీమడోలు,మేజర్‌న్యూస్: భీమడోలు మండల వనరుల కేంద్రంలో సోమవారం చేపట్టిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియను ఉపాధ్యాయ సంఘాలు బహిష్కరించాయి. సంఘ కేంద్ర కార్యాలయాల పిలుపుమేరకు బహిష్కరణ కార్యక్రమం చేపట్టినట్టు వివిధ యూనియన్ల నాయకులు తెలిపారు. పని సర్దుబాటు ప్రక్రియ కోసం విధించిన అసంబద్ధ షరతులు ఉపాధ్యాయులకు ఆమోదయోగ్యంగా లేవని వారు అన్నారు . ప్రక్రియను నిలుపుదల చేయాలని కోరుతూ వారు భీమడోలు మండల విద్యాధికారి-1 ఇ. శ్రీనివాస రావు కు వినతి పత్రాన్ని అందజేశారు . పని సర్దుబాటు ప్రక్రియ కోసం ప్రత్యేకించిన జీవో నెంబర్లు 117, 128 పై ఆగస్టు 9వ తేదీన నిర్వహించిన విద్యాశాఖ నిర్వహించిన ఆన్లైన్ సమావేశంలో సంఘాలు అభ్యంతరాలు తెలిపాయని వారు గుర్తు చేశారు దీనిలో సీనియార్టీ అన్న చిన్న అంశాన్ని మాత్రం పరిగణనలోనికి తీసుకొని ప్రక్రియను కొనసాగించే ప్రయత్నం విద్యాశాఖ చేసిందని ఆరోపించారు ఇకనైనా ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలు సూచించిన 18 సూచనలను పరిగణనకు తీసుకొని సర్దుబాటులు ప్రక్రియను కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు.